నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | ఫిబ్రవరి 19, 2025 | www.navatelangana.com

ఆడ, మగ సమానం

- బోధన్ ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ

నవతెలంగాణ-నిజామాబాద్

ఆడపిల్లలు మగపిల్లలు సమానమని.. తల్లిదండ్రులు ఆడపిల్లల చదువు పట్ల ప్రత్యేక దృష్టి సాధించాలని ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ టిడిపి పద్మ అన్నారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికల చదువు పట్ల, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చాలామంది తల్లిదండ్రులు ఆడపిల్లలను ఇంటికి పరిమితం చేస్తూ మగపిల్లలకు ప్రోత్సహించడం సరికాదని తెలిపారు. అంతకుముందుగా ఉన్నత పాఠశాల నుంచి గాంధీ చౌక్ వరకు భేటీ బచావో బేటి పడావో అంశంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల పర్యవేక్షకురాలు విజయ రాణి, షిటీం అధికారి స్వప్న, ఏఎస్ఐ ఇలియాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోన్స్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, బాల, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి హత్య

- బానాపూర్ అటవీ ప్రాంతంలో కాల్చివేత

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామంలో ప్రతిదానికి అడ్డుగా వస్తుండని కక్ష పెంచుకున్న ఓ వ్యక్తి వృద్ధుడిని గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం మండలంలోని బానాపూర్ అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని కాల్చివేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండలంలోని బొల్లాక్‌పల్లి గ్రామానికి చెందిన పోశయ్య సుమారు (60) అనే వృద్ధుడిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఈనెల 2న గొంతు నులిమి హత్య చేశాడు. మృతదేహాన్ని ట్రాక్టర్‌లో లింగంపేట్ మండలంలోని బానాపూర్ గ్రామంలోని అటవీ ప్రాంతానికి తీసుకొచ్చి దహనం చేశాడు. హత్య చేసిన నిందితుడికి బానాపూర్ గ్రామంలో బంధువులు ఉండడంతో ఇటువైపు తీసుకొచ్చినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు పోచయ్య అదృశ్యమైనట్లు పిట్లం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా నిందితుడిని గుర్తించి విచారించారు. కాగా మృతదేహాన్ని దహనం చేసిన ప్రదేశాన్ని మంగళవారం పోలీసులకు చూపించాడు.

తాగునీటి సమస్య తలెత్తొద్దు

- అందుకు చర్యలు చేపట్టాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్
- కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్ష


మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేకాధికారి ఎ.శరత్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రానున్న వేసవి సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఎ.శరత్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి జిల్లాలో మంచి నీటి సరఫరా పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని అధికారులను అభినందించారు. ఈ ఏడాది కూడా వేసవి సీజన్ ముగిసేంత వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలున్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్‌కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్‌ను కూడా వినియోగించుకోవాలని సూచించారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారం వారం క్రమం తప్పకుండా మండలాల్లో పర్యటిస్తూ పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పట్టణాలతో పాటు ఆయా మండలాలకు తాగునీటిని అందించే జలాశయాల్లో సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఈ నేపథ్యంలో అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలు నిరంతరం నీటి సరఫరాను పర్యవేక్షించేలా చూస్తామన్నారు. నీటి ఎద్దడి నెలకొనేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరా సజావుగానే జరుగుతోందని, వేసవి సీజన్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతామని అన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆరుగురిని హత్య చేసిన నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని హత్య చేసిన వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ జిల్లా కోర్టు న్యాయమూర్తి సునీత కుంచాల మంగళవారం తీర్పు వెలువరించారు. ఏడాదిన్నర క్రితం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని హత్య చేసిన కేసులో నిజామాబాద్ జిల్లా జడ్జీ సునీత కుంచాల రెండు కేసులలో నిందితులైన మాక్లూర్ గ్రామానికి చెందిన మేడిద ప్రశాంత్, మేడిద ఒడ్డెమ్మకు కఠిన కారాగార జీవిత ఖైదును విధించారు.

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలానికి చెందిన పూన ప్రసాద్, అతని భార్య రమణి, అతని ఇద్దరు చెల్లెలు శ్రావని, స్వప్న, అతని కవల పిల్లలు అయిన కూతురు పూన చైత్రిక, బాబు చైత్రిక్‌ను ఆస్తికోసం ఒకరికి తెలియకుండా ఒకరిని మొత్తం ఆరుగురిని అతని తల్లి, ఇతరులతో కలిసి చంపి, నిందితుడు అద్దెకు తెచ్చుకున్న కారులో ఆ శవాలను వివిధ ప్రదేశాలలో పడేశాడు. అందులో భాగంగా కవల పిల్లలు అయిన పూన చైత్రిక, బాబు చైత్రిక్ శవాలను వేరు వేరు ప్లాస్టిక్ సంచిలలో మూటగట్టి మెండోరా మండల పరిధిలో గల దూదిగాం గ్రామ శివారులో గల గోదావరి నది సోన్ బ్రిడ్జిపై నుంచి గోదావరి నదిలో పడేశాడు. ఈ నేరాలకు సంబంధించి మెండోరా పోలీసు స్టేషన్‌లో రెండు హత్య కేసులు నమోదయ్యాయి. ఆ కేసులను ఆర్మూర్ రూరల్ సిఐ బి.గోవర్ధన్‌రెడ్డి, కె.శ్రీధర్‌రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మెండోరా పోలీస స్టేషన్‌కి సంబంధించిన రెండు కేసుల్లో కోర్టులో విచారణ అనంతరం నిజామాబాద్ జిల్లా జడ్జీ సునీత కుంచాల నిందితులైన మాక్లూర్ గ్రామానికి చెందిన మేడిద ప్రశాంత్, మేడిద ఒడ్డెమ్మ (ప్రశాంత్ తల్లి)కి జీవిత ఖైదు విధించారని అదనపు పోలీసు కమిషనర్ (అడ్మిన్) జి.బస్వారెడ్డి తెలిపారు. కేసులో గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన పి.రాజేశ్వర్‌రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసుల విచారణలో అదనపు పోలీసు కమిషనర్ (అడ్మిన్) జి.బస్వారెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ట్రయల్ నడిపించారు. ఈ కేసులను ఇన్వెస్టిగేషన్ చేసిన ఏసీపీ ఆర్మూర్, సిఐలు అయిన బి.గోవర్ధన్ రెడ్డి, కె. శ్రీధర్‌రెడ్డి, సాక్షులను కోర్ట్‌లో ప్రవేశపెట్టిన మెండోరా ఎస్సై నారాయణ, మెండోరా కోర్ట్ కానిస్టేబుల్ ఎస్.నరేష్ పిసి-240ను.. ఇంచార్జ్ పోలీసు కమిషనర్.సిహెచ్.సింధు శర్మ ఐ.పి.ఎస్, అదనపు పోలీసు కమిషనర్ (అడ్మిన్) జి.బస్వారెడ్డి అభినందించారు. నిందితులపై మిగతా నాలుగు హత్య కేసులలో వివిధ కోర్టులలో విచారణ కొనసాగుతున్నదని తెలియజేశారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- సబ్ కలెక్టర్ కిరణ్మయి

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)


ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న సబ్ కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల పాఠశాలలో వసతులను అడిగి తెలుసుకున్నారు పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఇతర సమస్యలను బాలికలకు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థి కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాల పరిసర ప్రాంతం శుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చుట్టూ అపరిశుభ్రత లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు. వీరి వెంట ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి వీడీసీపై అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి వీడీసీపై అట్రాసిటీ కేసు నమోదైనట్టు తెలుస్తోంది. వివరాలిలా ఉన్నాయి.. జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి చెందిన సుంకరి స్రవంతి అనే మహిళ కొత్త ఇల్లు నిర్మాణం విషయంలో గ్రామ పంచాయతీ నుంచి అనుమతి తీసుకుంది. అయినప్పటికీ జక్రాన్‌పల్లి వీడీసీ సభ్యులు కమిటీ తీర్మానానికి వ్యతిరేకంగా నిర్మించినందుకు బహిష్కరిస్తామని బెదిరించారు. ఇంటి స్లాబ్‌ను కూల్చేసి జరిమానా విధించారని, అలాగే కులం పేరుతో దూషించారని ఫిర్యాదు చేయగా.. పోలీసులు వీడీసీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటొరెడ్డి దర్యాప్తు నిమిత్తం ఘటనా స్థలాన్ని సైతం పరిశీలించినట్టు తెలిసింది.

రోడ్లు భవనాల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)


మంత్రిని కలిసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

తెలంగాణ రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్‌రావు మంగళవారం ఆయన నివాస గృహంలో కలిశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన కే కే వై హైవే నిర్మాణంలో భాగంగా స్థానిక రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయంపై కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డి వయా తాడ్వాయి-ఎర్రపహాడ్-లింగంపేట్ రోడ్ 4 లేన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కోరారు. ఈ రోడ్డును నేషనల్ హైవేగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర రహదారుల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం విస్తరణ కోసం కష్టపడి పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఉపాధి హామీ సోషల్ ఆడిట్ ప్రజావేదిక

నవతెలంగాణ-రెంజల్


ప్రజావేదికలో మాట్లాడుతున్న అధికారులు

గత సంవత్సర కాలంలో మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ ప్రజా వేదికను ఏర్పాటు చేసి పనులను గుర్తించినట్టు డిఆర్డిఏ పిడి సాయగౌడ్ పేర్కొన్నారు. మండలంలో 285 పనులకు గానూ సుమారు రూ.3 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్టు తెలిపారు. దీనికి సంబంధించిన పనులను గ్రామ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులకు బాధ్యులుగా చేస్తూ ప్రజావేదిక నిర్వహించగా, కొన్ని సాంకేతిక పొరపాట్లు జరిగిన వారికి జరిమానాలు విధించినట్టు పేర్కొన్నారు. టెక్నికల్‌గా తప్పుడు కొలతలను గుర్తించి అనంతరం చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. అదనపు పేమెంట్ చెల్లించిన వారి నుంచి డబ్బులను రికవరీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి సాయగౌడ్, విజిలెన్స్ అధికారి నారాయణ, ఎంపీడీవో వెంకటేష్‌యాదవ్, ఏపీవో రమణ, ఎస్‌టిఎం అంజాద్, అశోక్ కుమార్, ఈసీ శరత్ చంద్ర, టీఏలు రాజేశ్వర్, దేవి సింగ్, క్షేత్ర సహాయకులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోలీసులకు డ్రైవింగ్ నైపుణ్యత ముఖ్యం

- నూతనంగా పోలీసు శాఖలో చేరిన కానిస్టేబుల్స్‌కు డ్రైవింగ్ శిక్షణ తరగతులు
- మహిళా కానిస్టేబుల్స్‌తో ప్రత్యేకంగా క్విక్ రియాక్షన్ టీం (క్యూఆర్‌టీ) ఏర్పాటు
- జిల్లా ఎస్పీ సింధుశర్మ ఐపిఎస్


డ్రైవింగ్ శిక్షణనిస్తున్న దృశ్యం



క్యూఆర్‌టీ బృందం

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలోని కొత్తగా నియామకమైన అన్నీ పోలీస్టేషన్లలో సిబ్బంది, ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బందికి అత్యవసర పరిస్థితులలో సిబ్బంది అందరికీ డ్రైవింగ్ రావాలన్న ముఖ్య ఉద్దేశంతో ఆరు వారాల పాటు మోటార్ వాహనాల డ్రైవింగ్ శిక్షణ తరగతులు వారి సబ్ డివిజన్లలో, ఏఆర్ హెడ్ క్వార్టర్‌లలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సింధుశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖలోకి పురుషులతో పాటు మహిళా పోలీసు కానిస్టేబుల్స్ 9 నెలల శిక్షణ ముగించుకొని గత సంవత్సరం నవంబర్ నెలలో కామారెడ్డి జిల్లాలలో రిపోర్ట్ చేశారని వివరించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వారికి ముఖ్యంగా డ్రైవింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని చాలా మంది వాహనాలను డ్రైవింగ్ సరిగ్గా నడపడం రాక, రహదారి భద్రత నియమ నిబంధనలు తెలియక రోడ్డు ప్రమాదాల భారీనా పడుతున్నారని, అందరికీ సబ్ డివిజన్‌ల విడతల వారీగా డ్రైవింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కామారెడ్డి జిల్లాలో 75 మంది పోలీసు కానిస్టేబుల్స్‌కు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. మిగతా వారికి డ్రైవింగ్‌పై పూర్తి పట్టు వచ్చే విధంగా శిక్షణ అందిస్తామన్నారు.

మహిళా కానిస్టేబుల్స్‌తో ప్రత్యేకంగా క్విక్ రియాక్షన్ టీం..

జిల్లాలోని మహిళా కానిస్టేబుల్‌లతో ప్రత్యేకంగా ఒక క్విక్ రియాక్షన్ టీం (క్యూఆర్‌టీ) జిల్లాలో ఏర్పాటు చేసినట్టు ఎస్పీ తెలిపారు. ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు వీరు వెంటనే అక్కడికి చేరుకొని శాంతి భద్రతలను కాపాడటంలో సహాయపడతారని తెలిపారు. అదేవిధంగా జిల్లా పట్టణ కేంద్రంలో, వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో వాహన తనిఖీలు చేయడం, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, వివిధ రద్దీగల ప్రదేశాలలో తనిఖీలు చేస్తారని వివరించారు.

మహిళల భద్రతకు 'భరోసా'

- మహిళలు, పిల్లలు మౌనం వీడి వేధింపుల నుంచి బయటపడండి
- జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహరెడ్డి
- భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవం


వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న అదనపు ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి

మహిళలకు, యువతులకు, పిల్లలకు 'భరోసా కేంద్రం' భద్రత కల్పిస్తుందని జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహరెడ్డి అన్నారు. అత్యాచార బాధితులకు, వైద్య, న్యాయ, సైకాలజికల్ సపోర్టు, వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతూ సేవలందించి జిల్లా ప్రజల మన్ననలు పొందిన కామారెడ్డి జిల్లా భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహరెడ్డి హాజరై సంబంధిత అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా ఫోక్సో, మహిళలపై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాలలో తరుచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఫోక్సో కేసు నమోదు అయినప్పటి నుంచి చివరి వరకు బాధితులకు అండగా ఉంటూ, నేరస్తులకు శిక్షపడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశమన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపవద్దని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని అదనపు ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర సేవలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు కామారెడ్డి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 72 కేసులు నమోదు కాగా 49 ఫోక్సో కేసులున్నాయని అన్నింటికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న 45 మంది బాధిత మహిళలకు రూ.10,12,500 అందించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, డిసిఆర్బి ఇన్‌స్పెక్టర్ మురళి, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, భరోసా కేంద్రం యస్ఐ జి.జ్యోతి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ టి.కవిత, భరోసా సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గడువు ముగిసిన మందులు వాడొద్దు

- డిప్యూటీ డిఎంహెచ్‌వో ప్రభు కిరణ్
- ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ


ఫార్మసిస్టుకు సూచనలు చేస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో

నవతెలంగాణ-భిక్కనూర్

గడువు ముగిసిన మందులు, టీకాలు లేకుండా చూడాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో ప్రభు కిరణ్ ఫార్మసిస్టులకు తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఫార్మసీలో మందులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ఆస్పత్రిని శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, రోగులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఆస్పత్రిలో నీటి సమస్య ఉందని డిప్యూటీ డిఎంహెచ్‌ఓకి ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్‌గౌడ్‌కు సమాచారం తెలియజేసి నీటి సమస్య పరిష్కరించే విధంగా చూడాలని సూచించారు. త్వరలోనే ఆస్పత్రిలో నీటి సమస్య పరిష్కరిస్తామని పంచాయతీ కార్యదర్శి హామీ ఇచ్చారు. అనంతరం పల్లె దావఖాన వైద్యులతో సమావేశం ఏర్పాటుచేసి వైద్యులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా చిన్నారులకు టీకాలు, గర్భిణులకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి దివ్య, చంద్రమౌళి, పల్లె దావఖాన వైద్యులు అమిత, ప్రశాంత్, పూజ, హెచ్ఈఓ వెంకట రమణ, ఫార్మసిస్ట్ స్వామి, స్టాఫ్‌నర్స్ హరిత, హెల్త్ అసిస్టెంట్ సతీష్, వైద్య సిబ్బంది, తదితరులున్నారు.

లైంగిక దాడులను అరికట్టాలి

- ఆ దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి
- సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ సెక్రెటరీ పి.నాగరాణి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ సెక్రెటరీ పి.నాగరాణి

నవతెలంగాణ-కామారెడ్డి

పాఠశాలల్లో విద్యార్థి నీలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ సెక్రెటరీ పి.నాగరాణి అన్నారు. జిల్లాలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఫోక్సో చట్టంపై ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులకు విద్యార్థినులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ సెక్రెటరీ పి.నాగరాణి హాజరై ఫోక్సో చట్టం, స్కూల్లో టీచర్ బాధ్యతలను వివరిస్తూ స్కూల్స్‌లలో ఇటువంటి ఘటనలు ఎదురైతే కోర్టులో రిపోర్ట్ చేయాలని బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్‌కు బ్యాడ్జెస్ ప్రదానం చేశారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణలో మొదటిసారిగా ప్రొటెక్షన్ ఆఫీసర్లను మన కామారెడ్డి జిల్లాలోనే నియమించినట్టు తెలిపారు. పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సోనీకుట్టి జార్జ్, చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్, యూనిసెఫ్-తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎ.ప్రమీల, కామారెడ్డి జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ జె.స్రవంతి, కామారెడ్డి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు డి.స్వర్ణలత, కామారెడ్డి జిల్లా బాల రక్షాభవన్ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవికాలం దృష్ట్యా మొక్కలకు నిత్యం నీరు పోయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్


విద్యార్థులతో బోర్డుపై రాయిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-గాంధారి

వేసవికాలం దృష్ట్యా మొక్కలకు ప్రతీరోజు నీరు పోయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం మండలంలోని పేట్ సంగం గ్రామంలో రోడ్డుకిరువైపులా ఉన్న మొక్కలకు కలెక్టర్ నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని సూచించారు. అనంతరం నర్సరీలో మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. ఏయే మొక్కలు పెంచుతున్నారో అవసరం మేరకు పెంచాలని తెలిపారు. షిగ్రిగేషన్ షెడ్ నిర్వహణ సక్రమంగా లేదని, ఇంటింటి తడి పొడి చెత్త సేకరణ నిర్వహించాలని, వర్మి కంపోస్టు తయారు చేయాలని తెలిపారు. అలాగే పేట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధతపై హెడ్ మాస్టర్, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. పాఠశాలలో మిషన్ భగీరథ పైప్ లైన్ వేయాలని ఏఈఈనీ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారిని లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుడికి జైలు శిక్ష

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో మట్కా నిర్వహిస్తున్న ఆచన్‌పల్లికి చెందిన షేక్ గఫార్‌పై మంగళవారం కేసు నమోదు చేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా న్యాయమూర్తి ఆయనకు రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

బాధిత కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రానికి చెందిన ఎర్రబోయిన(ఇబ్రహీంపట్నం) ముత్తెమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందడంతో విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేంఢ్ల రాజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

- ఎన్డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల, జిల్లా సహకార బ్యాంకు పాలకవర్గాల పదవీ కాల పరిమితి ఆరు నెలలు పొడిగించినందుకు గాను మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి కలిసారు. ఉమ్మడి జిల్లా సహకార సంఘాల అధ్యక్షుల తరపున, బ్యాంకు పాలక వర్గ సభ్యుల తరుపున ఎన్డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్

గిరిజనుల అభివృద్ధికి నిరంతరం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నర్సింగ్ పల్లి గ్రామంలో గల ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గిరిజన సోదరుల కోసం ఎల్లప్పుడు కృషి చేస్తుందని గతంలో ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న

సమయంలోనే గిరిజన సోదరులకు రిజర్వేషన్ కల్పించిందని, అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్ళ ను ఇచ్చి ప్రతి గిరిజన సోదరుడికి న్యాయం జరిగే విధంగా చూశారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతులకు బోనస్‌తోపాటు త్వరలో రెండు లక్షల రూపాయలు రుణాలు ఉన్న వారందరికీ రుణమాఫీ చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ, అటవీశాఖ సమన్వయంతో ఆర్ఓఆర్ చట్టం తీసుకొచ్చి గిరిజన సోదరుల పోడు భూములకు పట్టాలు అందే విధంగా చూస్తామని, గత ప్రభుత్వం చేసిన అప్పులకి వడ్డీలు కట్టలేక రాష్ట్ర ప్రభుత్వం సతమతమవుతుందని అన్నారు. అయినా కూడా సంక్షేమం విషయంలో ఎక్కడ కూడా వెనుకడుగు వేయకుండా ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గిరిజన సోదరుల కోసం ప్రతి తండాకి ఒక గ్రామ పంచాయతీ భవనం నిర్మించే విధంగా చూస్తామని తెలిపారు. రూరల్ నియోజకవర్గం లో ఇల్లు లేని గిరిజన సోదరులకు ప్రభుత్వమే స్థలాన్ని ఇచ్చి ఇందిరమ్మ ఇల్లును కట్టించే బాధ్యత నాది అని, దానితోపాటు తాండాలకు మెయిన్ రోడ్డు కనెక్టివిటీ జరిగే విధంగా ప్రతి తండాకి రోడ్డు సదుపాయం అందే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈరోజు ఎమ్మెల్యే కావడానికి గిరిజన సోదరులే ముఖ్య కారకులని వారి వల్లనే ఈ స్థాయికి ఎదిగానని అందుకే ఏదైనా అవకాశం ఉంటే నా పేరు భూపతిరెడ్డి కాకుండా భూపతి నాయక్ అనే పేరు మార్చుకోవడానికి సిద్ధమని అన్నారు.

గిరిజన సోదరులందరినీ సొంత సోదరులలారా చూసుకుంటానని, మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనని సంప్రదించాలని తెలిపారు. మీ తాండాలకు సంబంధించి ప్రతి పని చేస్తానని, ఎల్లప్పుడూ మీ అభివృద్ధికి, ఇంకా ఏం చేస్తే మీరు అభివృద్ధి చెందుతారని నిరంతరం ఆలోచిస్తానని ఆయన తెలిపారు. రూరల్ నియోజకవర్గం పరిధిలో రెండు ఎకరాల స్థలం కేటాయించి గిరిజన భవనం కట్టే విధంగా గిరిజన శాఖ మంత్రి దగ్గరికి తీసుకెళ్లి నిధులు వచ్చే విధంగా చూస్తానని ఆయన చెప్పారు. మాజీ ఎంపీపీ యాదగిరి మోపాల్ మండల కేంద్రంలో కూడా బంజారా భవనం కొరకు స్థలం కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన దానికి సానుకూలంగా స్పందించి కచ్చితంగా ఎమ్మార్వోతో మాట్లాడి స్థలం కేటాయిస్తానని మాట ఇచ్చారు. గిరిజనులు కష్టాన్ని నమ్ముకుంటారని, వారిలో ప్రేమ ఆప్యాయత ఉంటాయని, ఎదుటివారికి ఉపకారం చేసే మనసు మీదని ఆయన వారిని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో నగేష్ రెడ్డి ఏ ఎం సి చైర్మన్ ముప్పగంగారెడ్డి, శేఖర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు రవి, భాస్కర్ రెడ్డి, ప్రతాప్, అమ్రాబాద్ రవి, తదితర బంజారా సోదరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

- మండల విద్యాధికారి నరేందర్



మాట్లాడుతున్న మండల విద్యాధికారి

నవతెలంగాణ-ఆర్మూర్

పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని, విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఎంఈఓ నరేందర్ తెలిపారు. మంగళవారం ఆలూర్ మండల కార్యాలయంలో ఉపాధ్యాయులతో పదవ తరగతి విద్యార్థుల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 40శాతం కంటే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రధానోపాధ్యాయులు అమలు పరుస్తున్న ప్రత్యేక కార్యాచరణ గురించి ప్రణాళిక అడిగి తెలుసుకున్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాల సాధనకోసం సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులతో ప్రాక్టీసు పెంచుటకు, ఆ విద్యార్థులను అడాప్షన్ తీసుకున్న ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని ఎంఈఓ తెలిపారు. వివిధ విషయాల్లో గతంలో వచ్చిన ప్రశ్నాపత్రాలను అనాలసిస్ చేసి సి,డి గ్రేడ్ విద్యార్థులతో ప్రాక్టీసు చేయించాలని తెలిపారు. గ్రాండ్ ఫైనల్ వరకు అందరూ విద్యార్థులు 100శాతం హాజరు అయ్యేలా జాగ్రత్త వహించాలని, గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత శాతం పెంచేలా ప్రధానోపాధ్యాయులు అందరూ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రాధనోపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ జట్టులో జిల్లా వాసికి చోటు

- ఎంపికైన జిల్లా క్రీడాకారుడు శ్రీనాథ్

నవతెలంగాణ-ముప్కాల్



ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ పురుషుల కబడ్డీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చి జాతీ య జట్టులోకి ఎంపిక అయినట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్, జనం ల్ సెక్రెటరీ ఎ.లింగయ్య కె.గంగాధర్ రెడ్డి తెలిపారు. జాతీయ జట్టుకు ఎంపికైన శ్రీనాథ్ స్వస్థలం గాంధారి మండలం సోమారం తండాకు చెందిన వారన్నారు. ఈ నెల 14 నుండి 17 వరకు హైదరాబాదులో జరిగిన కోచింగ్ క్యాంప్‌లో చక్కని ప్రతిభ చూపుతూ తెలంగాణ రాష్ట్ర సీనియర్ కబడ్డీ జట్టులో స్థానం సం పాదించారు. జాతీయ కబడ్డీ పోటీలు ఒడిస్సా రాష్ట్రంలోని కటక్ నగరంలో ఈ నెల 20 నుండి 23 వరకు జరుగుతాయని అన్నారు. శ్రీనాథ్ జాతీయ జట్టులో స్థానం పొందడానికి కారణమైన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శి కాషాణి వీరేశం, మహేందర్ రెడ్డికి జిల్లా కబడ్డీ సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీనాథ్ ఎంపిక పట్ల జిల్లా, రాష్ట్ర స్థాయి కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

పండ్లు, దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

షేక్ ముజామిల్ 30వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమంతోపాటు పండ్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సహచరులు మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం తన వంతుగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ అండగా ఉంటూ అందరి మన్ననలను పొందుతున్నారన్నారు. పేద ప్రజల ఆరోగ్యం, విద్య వివిధ విషయాల్లో వారి కుటుంబాలకు ఆర్థిక సహాయంతోపాటు అన్ని విధాల ఆదుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇలాంటి జన్మదినాలు మరిన్ని జరుపుకొని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షేక్ ఆరుఫ్, డాక్టర్ సయ్యద్ వహీద్, షేక్ అల్లస్, వాహెద్, ఎండి ఆసిఫ్, ఇమ్రాన్, వసీం ఖాన్, ముజాహిద్, రోగులు పాల్గొన్నారు.

పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకం

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ అన్నారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ నేతృత్వంలో నిర్వహించబడుతున్న యువ క్రాంతి భునియాద్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీచందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం చాలా కీలకమని యూత్ కాంగ్రెస్‌లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుకుగా ఉంటారో వారికి రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పథకాలను చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయాలని యువత నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలని ఆయన యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచనలు చేసినట్టు తెలిపారు.

నేటి నుంచి పెద్దమ్మతల్లి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం నుంచి పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజు కుల సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నేటి నుంచి 23 వరకు ఐదు రోజులపాటు ఆలయ అర్చకులు పురోహితులు జోషి ప్రకాష్ శర్మ, నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన మహోత్సవ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

పసుపు వ్యాపారుల సిండికేట్ దోపిడీపై చర్యలు తీసుకోవాలి

- పసుపు మార్కెట్ నిర్వహిస్తున్న డైరెక్ట్ పర్చేస్ సెంటర్‌ని ప్రారంభించాలి
- పసుపు వ్యాపారుల సిండికేట్ దోపిడీని అరికట్టండి
- అఖిలభారత ఐక్యరైతుసంఘం (ఏఐయుకెఎస్)

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పసుపు వ్యాపారుల సిండికేట్ దోపిడీపై అరికట్టి, పసుపు వ్యాపారుల సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలని, పసుపు మార్కెట్ నిర్వహిస్తున్న డైరెక్ట్ పర్చెస్ సెంటర్ (డిపిసి)ని వెంటనే ప్రారంభించి కొనుగోలు చేయాలని అఖిలభారత ఐక్యరైతుసంఘం (ఏఐయుకెఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు జెఎసి ఆధ్వర్యంలో నిజామాబాద్ మార్కెట్‌లో పసుపు మార్కెట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్యరైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతూ..: పసుపు కొనుగోలు దారులు, వ్యాపారులు సిండికేట్ గామారి పసుపు రైతులను నిండా ముంచుతున్నారని, అన్నారు. ఇతర వ్యవసాయ మార్కెట్లలో పసుపునకు 15వేల ధర పలుకుతుండగా నిజామాబాద్‌లో 7000 నుంచి 10000 లోపు ధరలు ఉండడం రైతులను దగా చేయడమే అన్నారు. సీజన్ మొదలై నెల 15 రోజులు అవుతున్న ఇప్పటివరకు వ్యవసాయ మార్కెట్‌కు పసుపు డైరెక్ట్ పర్చస్ సెంటర్‌ను ప్రారంభించకపోవడం అధికారులు కూడా వ్యాపారులతో కుమ్మక్కై ముడుపులకు అమ్ముడుపోయి రైతుల్ని ముంచడానికి చేస్తున్న చర్యలు తప్ప మరొకటి కాదన్నారు. గత సంవత్సరం 15వేలకుపైగా పలికిన పసుపు ధరలు ప్రస్తుతం 10వేల లోపు పలకడం పసుపు రైతులకు శఠగోపం పెట్టడమేనన్నారు. మార్కెట్ కమిటీ అధికారులు, పసుపు వ్యాపారులతో విలాకలై రైతుల్ని ఆర్థికంగా తీవ్రంగా నష్టం చేస్తున్నారన్నారు. జిల్లాకు పసుపు బోర్డు వచ్చిందన్న సంబరాలు చేసుకున్నారు కానీ పసుపు రైతుల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోలేని పరిస్థితుల్లో ఎంపీ ఎమ్మెల్యేలు ఉన్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు రైతుల గోడును అర్థం చేసుకొని పసుపు రైతులకు మద్దతు ధర వచ్చేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ కమిటీలో పసుపు విక్రయానికి వచ్చిన రైతులు మంచి క్వాలిటీలో ఉన్న పసుపును సైతం విక్రయం కోసం ఎదురుచూస్తూ పడిగాపులు కాస్తున్నారని అన్నారు. రైతులను విసిగించి తక్కువ ధరలకు పసుపును కొట్టేయడానికి వ్యాపారులతో సిండికేట్ అయి ఇలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ అధికారులంతా ఈ సిండికేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు మేలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పసుపు రైతుల పరిస్థితిలో మార్పు రాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు జేఏసి నాయకులు, మంతెన గంగారాం, జక్క. లింగారెడ్డి, పడ్కల్ నరేష్ రెడ్డి, పిప్రి నర్సయ్య, తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. రామకృష్ణ, అఖిలభారత ఐక్యరైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి బాబన్న, జిల్లా నాయకులు ఆర్. దామోదర్, మల్కి. లింబన్న, పివైఎల్ జిల్లా అధ్యక్షులు అనిస్ రైతులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న నాయకులు

ఇద్దరికి సంవత్సరం జైలు శిక్ష

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ద్విచక్ర వాహనం చోరీ కేసులో ఒక వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ ఆర్మూర్ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ నీలి సరళ రాణి మంగళవారం తీర్పుని వెలువరించినట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో బైకు చోరీ జరిగిందని ఫిర్యాది వర్ధగంటి మోహన్ కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు. దర్యాప్తులో భాగంగా బోధన్ పట్టణానికి చెందిన మలావత్ తులసీరామ్‌ను అరెస్టు చేసి, విచారణ అనంతరం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ వివరించారు.

పోలీసులు అభియోగ పత్రం దాఖలు చేయగ కేసు లో పూర్వ పరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నీలి సరళ రాణి నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పుని వెలువరించారని తెలిపారు. కోర్టులో సాక్షాలను ప్రవేశ పెట్టడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు కానిస్టేబుల్ రాజును ఎస్ఐ జి.అనిల్ రెడ్డి అభినందించారు.

మరో కేసులో...

ద్విచక్ర వాహనం చోరీ కేసులో అబ్దుల్ ఆయాజ్ ఖాన్‌కు ఆర్మూర్ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ నీలి సరళ రాణి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పుని వెలువరిచారు. మండల కేంద్రంలో బైకు చోరీ జరిగిందని గ్రామానికి చెందిన తెడ్డు నరేష్ కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీస్ లు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా బోధన్ పట్టణానికి చెందిన అబ్దుల్ ఆయాజ్ ఖాన్ ను అరెస్టు చేశారు. విచారణ అనంతరం కోర్టులో పోలీసులు అభియోగ పత్రం దాఖలు చేయగ కేసులో పూర్వ పరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నీలి సరళ రాణి నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పుని వెల్లడించినట్లు ఎస్ఐ తెలిపారు. కోర్టులో సాక్షాలను ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు కానిస్టేబుల్ రాజును కమ్మర్ పల్లి ఎస్ఐ జి.అనిల్ రెడ్డి అభినందించారు.

చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఆరు గ్యారంటీలతోపాటు, ఏడవ హామీ ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి సూర్య శివాజీ అధ్యక్షతన గోడ పోస్టర్ల ఆవిష్కరణ మంగళవారం నిర్వహించారు. ఈనెల 20న నిర్వహిస్తున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి సూర్య శివాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలల్లో ఆరు గ్యారంటీలతోపాటు 420 హామీలను ఇచ్చింది. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న రైతులకు రుణమాఫీ ఇంకా సగానికి సగం అమలు కాలేదన్నారు. రైతుబంధు ఎకరాకు 15000 ఇస్తానని 12000 మాత్రమే ప్రకటించారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకం ఇంకా ప్రారంభమే కాలేదు. ధరణి దోషులపై చర్యలు లేవని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ భృతి లేదని అన్నారు. చేయూత పథకం కింద బీడీ వర్కర్స్ కు 4016 జీవన భృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీల అమలుకోసం సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20న హైదరాబాద్‌లో ప్రజా ప్రదర్శన, ధర్నా నిర్వహించ తలపెట్టినట్టు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు వెంకటేష్ పీ.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, హుస్సేన్, రాహుల్, కార్మికులు లక్ష్మి, లావణ్య గంగామణి, పద్మ జాముున తదితరులు పాల్గున్నారు.

వైద్యులుగా గుర్తించాలి



మాట్లాడుతున్న ఆర్ఎంపీ, పీఎంపీలు

నవతెలంగాణ-ముప్కాల్

గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ఆర్యంపీ, పీఎంపీ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్లు అసోసియేషన్ సభ్యులు నవీన్, రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తమ సమస్యలు తెలిసేలా కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలందిస్తున్న తమకు సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను వైద్యులుగా గుర్తించాలని, సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సత్యనారాయణ, మహేష్, నరేంధర్, సతీష్, సుభాష్, మహేందర్, అనిల్, వేల్పూర్ పీఎంపీ వైద్యులు ఉన్నారు..

పడకల్‌లో కొనసాగుతున్న ఎవెన్యూ ప్లాంటేషన్ పనులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పడకల్ గ్రామంలో ఉపాధి హామి పనుల ద్వారా ఏవెన్యూ ప్లాంటేషన్ పనులు కొన సాగుతున్నాయి. గ్రామంలోని రోడ్డు ఇరువైపులా ఉన్న ఎవెన్యూ ప్లాంటేషన్ వద్ద పిచ్చి మొక్కలను తొలగిస్తూ శుభ్రపరుస్తున్నారు. వర్షపు నీటిని నిల్వ చేయడానికి గుంతలు తీస్తున్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండల పరిధిలోని వన్నెల్-బి గ్రామంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్కో ఏఏఈ కిషన్ తెలిపారు. వన్నెల్-బిలోని 33/11 కె.వి సబ్ స్టేషన్‌లో నూతన పిటిఆర్ అమర్చే నేపథ్యంలో గ్రామంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు, రైతులు సహకరించారని ఆయన కోరారు.

9 సెల్‌ఫోన్లు రికవరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని రెండవ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ పనుల్లో నిమగ్నమై ఉండి తమ సెల్ ఫోనను పోగొట్టుకున్న 9 ఫోన్లను రికవరీ చేసి బాధిత యజమానులకు అప్పగించినట్లు రెండవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యాసిర్ అరాఫత్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ యాసిర్ అరాఫత్ తెలిపిన వివరాల ప్రకారం.. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా తాము పోగొట్టుకున్న ఫోన్లను టూటౌన్ పోలీసులు వారు రికవరీ చేసి మంగళవారం బాధిత యజమానులకు తమ పోలీస్ స్టేషన్ ఆవరణలో అందజేశారు. ఫోన్ ట్రేస్ చేయడంలో రాము కానిస్టేబుల్ చాలా కష్టపడి ట్రేస్ చేశారు. రాము కానిస్టేబుల్‌ను టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రాజ్ అభినందించి బాధ్యత యజమానులకు ఫోన్లను అందజేశారు.

సేఫ్టీ కమిటీ భోజనం పరిశీలించాలి

- తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి
- ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

సేఫ్టీ కమిటీ భోజనం పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని ఎంపీడీవో కే.విజయభాస్కర్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఏజెన్సీ సిబ్బంది మధ్యాహ్న భోజనం కోసం బియ్యం, కూరగాయలు, వంట పాత్రలు శుభ్రంగా కడిగిన తర్వాత, సేఫ్టీ కమిటీ భోజనాన్ని పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు వండించాలని అన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులను మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఎమ్మార్పీఎస్ నాయకుడికి సన్మానం



నవతెలంగాణ-పొతంగల్

ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పోచిరాంను నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యమంలో అమరులైన వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాం మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా గ్రామ స్థాయి నుంచి పని చేసుకుంటూ జిల్లా స్థాయి వరకు ఎదిగానని తెలిపారు.

రంగంపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు వినతి



నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రంగంపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు కోసం మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి మంగళవారం స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్‌ను కలిశారు. ఎంపీ రంగంపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు కోసం వారికి లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంగంపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే పోసానిపేటతో పాటు గొల్లపల్లి, మోషన్‌పూర్, మర్కల్, గర్గుల్, ఇస్రాజివాడి గ్రామాల రైతులకు, విద్యార్థులకు రైల్వే సౌకర్యాలు అందుతాయని అన్నారు. లెటర్‌ను రైల్వే ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని కరేగాం గ్రామ మంజీరా నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించారని ఎస్ఐ సందీప్ తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞానం అవసరం

నవతెలంగాణ-భిక్కనూర్

విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞానం అవసరమని ఎంఈఓ, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా గంగారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలో గల బాలికల పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా ఎక్స్పోజర్ విజిట్‌గా హైదరాబాద్ పట్టణంలోని జూపార్క్, సాలార్జంగ్ మ్యూజియం, బిర్లా మందిర్, ఇతర ప్రాంతాలను సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల మేధస్సును పెంపొందించడానికి విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థులకు అవసరమన్నారు. ఈ విహారయాత్రలకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

నవతెలంగాణ-బోధన్

పాఠశాల స్థాయి నుంచి సమాజంలో ఉన్నత స్థాయిలో ఎదిగేలా విద్యార్థులను తయారుచేసే వారే ఉపాధ్యాయులని పెంటాకలాన్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం నర్సడిగల్ల అబ్బయ్య అన్నారు. మంగళవారం పెంటాకలాన్‌లో జడ్పీహైస్కూల్ వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధిలో భాగంగా సహకరిస్తున్న గ్రామ పెద్దల సేవలను, ఉపాధ్యాయుల సేవలను మరువలేమని అన్నారు. దాతల సహకారంతో పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం, ఉపాధ్యాయుల సౌకర్యార్థం టాయిలెట్‌లు నిర్మించినట్టు తెలిపారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేశామన్నారు. అనంతరం బర్దిపూర్‌కు చెందిన స్వర్గీయ సుంకరి లింగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మనోహర్, కూతురు నవనీత, అల్లుడు రాజు పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను అలరించాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లస్మయ్య, ఉపాధ్యాయులు పాటల శ్రీనివాస్, విద్యాకమిటీ చైర్మెన్ పద్మావతి గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తా



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త పురాం రాజమౌళి అన్నారు. సోమవారం రాత్రి పట్టణ కేంద్రంలోని నగరేశ్వర ఆలయంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రాజమౌళి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి వెంకటేశం, సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రతి ఒక్క ఆర్యవైశ్యులు సంఘం అభివృద్ధి చేయడానికి సహకరించాలని ఎన్నికైన సభ్యులు సూచించారు. అనంతరం ప్రముఖులు ఎన్నికైన సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులున్నారు.

చదువులో రాణిస్తేనే ఉద్యోగాలు

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం

నవతెలంగాణ-గాంధారి

చదువులో రాణిస్తేనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చునని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కళాశాల వార్షికోత్సవం స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాబోవు మార్చి పరీక్షల్లో బాగా చదువుకొని ఉత్తీర్ణశాతం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా కెమిస్ట్రీ అధ్యాపకులు జెట్టి విజయకుమార్ వారి తండ్రి జట్టి నారాయణ జ్ఞాపకార్థం కళాశాలలో 868 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన అంకిత తల్లిదండ్రులకు 3వేల నగదుతో పాటు బహుమతులు అందజేశారు. అలాగే కెమిస్ట్రీలో 60కి 60 మార్కులు సాధించిన రాంజీ, శివానీ ఇద్దరికి రూ.500 చొప్పున అందజేశారు. ఫిజిక్స్ లెక్చరర్ సరిత మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన అశోక్‌కు రూ.1000, రెండో సంవత్సరం టాపర్ అంకితకు రూ.1000 నగదును ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు డాన్సులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపాల్ అధ్యాపకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజగోపాల్, లక్ష్మణ్, శ్రీధర్, రమేష్, వెంకటస్వామి, సరిత, సుజాత, స్వప్న, రాజ్ కుమార్, అంజలి, గణేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన బీజేపీ మండలాధ్యక్షులు

నవతెలంగాణ-లింగంపేట్

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను బీజేపీ మండలాధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్ మంగళవారం కలిశారు. ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని వారిని కోరారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- బోధన్ ఏసీపీ శ్రీనివాస్



మాట్లాడుతున్న బోధన్ ఏసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-రెంజల్

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అలాగే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 25 సంవత్సరాలలోపు కష్టపడి చదివిన వారందరికీ మిగతా 75 సంవత్సరాలు ఆనందంగా గడిపే అవకాశం దొరుకుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారిస్తూ తమ పిల్లలను చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాజంలో ప్రభుత్వ పాఠశాలలోని చదివిన అనేకమంది ప్రస్తుతం ప్రభుత్వ కొలువుల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులను సాధించి పాఠశాలకు, తమ గ్రామానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.శంకర్, రెంజల్ ఎస్ఐ ఈ.సాయన్న, పిఆర్‌టియు మండలాధ్యక్షులు టి.సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు శ్రీరామ్, శ్రీనివాస్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

ఆహార కల్తీపై వినియోగదారులు చైతన్యం కావాలి

- వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి చక్రపాణి



మాట్లాడుతున్న వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి చక్రపాణి

నవతెలంగాణ-బోధన్

ఆహార కల్తీ జరగకుండా కల్తీ ఆహారాన్ని గుర్తించేలా వినియోగదారులు చైతన్యం కావాలని వినియోగదారుల మండలి జాతీయ కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని 18వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రంలో ఆహార కల్తీ- అయోడిన్ ఉప్పులో ప్లాస్టిక్ అంశం అనే దానిపై వినియోగదారుల చైతన్య సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఆహార కల్తీ మహమ్మారి రోజురోజుకు విజృంభిస్తున్న క్రమంలో వినియోగదారులు చైతన్యవంతులు కావాలని అన్నారు. ఉప్పు, పప్పులు, వంటనూనెలు మొదలుకొని వివిధ రకాల అయోడిన్ ఉప్పులు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడంతో జనం క్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వలన అయోడిన్ ఉప్పు లక్ష్యం వృథా అయిపోతున్నదని, కాబట్టి అన్ని రకాల ఉప్పు తయారీ దారులు ప్లాస్టిక్ కవర్‌లలో ప్యాకింగ్ చేయవద్దని తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్‌లో చేస్తే, ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్‌పై ముద్రించాలని తెలిపారు. కాని వివిధ రకాల అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్‌లలో ఉప్పు ప్యాకింగ్ చేసి, చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ జానకి, జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి.యస్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, బోధన్ అధ్యక్ష, కార్యదర్శులు మరోజు సుధాకర్ చారి, సల్లుర్వార్ అశోక్‌చారి, రూరల్ ఇంచార్జీ కార్యదర్శులు యాటకర్ల దేవేష్, గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్, సూపర్వైజర్ రాధికా, అంగన్వాడీ టీచర్ సరోజ, అంగన్వాడీ హెల్పర్స్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

- కాంగ్రెస్ నాయకులు ప్రచారం



లింగంపేట్ : ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



ఎల్లారెడ్డి : ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

నవతెలంగాణ-గాంధారి/లింగంపేట్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాయికుమార్, గాంధారి మాజీ సర్పంచ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కామెల్లి బాల్‌రాజు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు తాడ్వాయి సంతోష్, వజీర్ ముకుంద్‌రావు, సీతాయిపల్లి శ్రీను, కుమ్మరి రాములు, సంగని బాబా, మదర్, నితీన్, గడ శంకర్, బషీర్, మమ్మాయి నర్సింలు, దేమేశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్జల్‌లో ప్రచారం..

మండలంలోని గుర్జల్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యత ఇచ్చి నరేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో యూత్ మండలాధ్యక్షులు బిస గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంగని బాబా, భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వినయ్, గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు శ్రీను, గంగారాం, రాజు, ఉమెర్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలబడుతున్న నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నగేష్, యూత్ మండలాధ్యక్షులు రాజు, యూత్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రామకృష్ణ గౌడ్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు అశోక్, బైరయ్య, భాస్కర్‌గౌడ్, మండల నాయకులు గౌడ రవి, మార్గం సాయిలు, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

వజ్రకండి పాఠశాలకు మొదటి బహుమతి



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని వజ్రకండి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు పర్యావరణంపై ఉత్తమ ప్రదర్శన చేయడంతో మొదటి బహుమతి లభించింది. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా.. మంగళ వారం కౌలాస్ పాఠశాలలో బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వజ్రకండి ఎంపీపీ హెచ్ఎం బాబు, చంద్రకాంత్, వారి కృషి వలన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుకు కృషిచేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జుక్కల్ ఎంఈఓ తిరుపతయ్య మాట్లాడుతూ.. జుక్కల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థుల ప్రతిభను చాటేందుకు ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన పెంపొందించామని తెలిపారు. మంచి అవకాశాలు మెండుగా ఉంటాయని, వారికి రాబోయే రోజుల్లో మంచి పరిజ్ఞానం పొందగలుగుతారని అన్నారు. అనంతరం హెచ్ఎం బాబు మాట్లాడుతూ.. తమ పాఠశాలకు సంబంధించిన లక్ష్మి, ద్వారక, శివాని ముగ్గురు విద్యార్థులు పర్యావరణ మోడల్‌లో బహుమతులను అందుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం శోభ, యశ్పాల్, గోపాల్, శ్రీనివాస్, చంద్రకాంత్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు పని కల్పించాలి



నవతెలంగాణ-దోమకొండ

నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు ఎండిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని, అలాగే ఉపాధిహామీ కూలీలకు పని కల్పించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళ వారం మండలంలోని సంగమేశ్వర్, సీతారాంపూర్ గ్రామలలో నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ ద్వారా కూలీలకు పని కల్పించాలని అన్నారు. హాజరు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని సూచించారు. నర్సరీలోని మొక్కలు, అవెన్యూ ప్లాంటేషన్ నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా సెంటర్‌కు వచ్చి పౌష్టికాహారం తీసుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లింగం, ఫీల్డ్ అసిస్టెంట్లు అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాలేయ వ్యాధి స్క్రీనింగ్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్స్ పర్సన్స్ అసోసియేషన్ బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన బోధన్ పట్టణంలోని దయానంద గోశాలలో ఉచితంగా కాలేయ వ్యాధి స్క్రీనింగ్ టెస్టు శిబిరం నిర్వహించనున్నట్టు జిల్లా కార్యదర్శి మదన్ మోహన్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి ఊషన్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాలేయ వ్యాధి స్క్రీనింగ్ టెస్ట్ కోసం ప్రైవేట్ హాస్పిటల్లో రూ.5000 ఫీజు వసూలు చేస్తున్న ఈ రోజులలో రోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దనే కారణంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తుందని తెలిపారు. అలాగే ఉచితంగా స్కానింగ్ చేసి, మందులు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. కావున రోగులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9959224984, 7702557778, 9848825209, 9492474616 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

వాహనాలతో పాటు సరైన ధ్రువపత్రాలు ఉండాలి

- మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి

వాహనాలతో పాటు సరైన ధ్రువపత్రాలు ఉండాలని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మాచారెడ్డి మండలంలోని సిరిసిల్ల రోడ్డులో వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్



నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జుక్కల్

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఎంపీపీఎస్‌కు వ్యతిరేకంగా జుక్కల్ మండల తెలంగాణ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్‌కు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మహ్మదాబాద్ ఎంపీపీఎస్ పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కాంబ్లే గోపాల్ మాట్లాడుతూ.. మార్చి 2న హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద నిర్వహించే యుద్ధభేరికి జిల్లాలోని ఉపాధ్యాయ సంఘం నాయకులు అధిక మొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు నాయకులు బాబు, టిటియు జనరల్ సెక్రెటరీ గోపాల్, సంతోష్, సునీల్, యుటిఎఫ్ నాయకులు రాజవర్ధన్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివానగర్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్ తండ్రి ఇటీవల మృతి చెందగా వారిని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, మాజీ వైస్ ఎంపిపిలు గాదారి శ్రీనివాస్‌రెడ్డి, రూపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల సమక్షంలో స్థలాన్ని ఎంపిక చేస్తాం



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని వాడి గ్రామంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని గ్రామస్తులందరం కలిసి తీర్మానం చేస్తామని వాడి గ్రామస్తులు మంగళవారం తహసిల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. అధికారులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు స్థలాన్ని ఎంపిక చేశారని, అక్కడ కాకుండా గ్రామస్తులందరం కలిసి నిర్ణయించిన స్థలంలో విగ్రహం ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. వినతిపత్రాన్ని తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై మల్లారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్‌డిఓ ప్రభాకర్‌కు అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను శబ్ద తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో సరస్వతి నగర్ సంస్థ కార్యాలయంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. మొదట ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ఆచార్యులు సేర్ల దయానంద్ మాట్లాడుతూ.. భవాని దేవి భక్తుడు భారతదేశ రక్షకుడు వీర శివాజీ పరమత సహనం కలిగిన దేశ వ్యతిరేకులకు సింహస్వప్నం లాంటి వాడని తెలిపారు. సమావేశంలో ప్రకాష్ గౌడ్, మహేష్, సంతోష్, బాబురావు, లింబాద్రి, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఆర్మూర్ రోడ్‌లో గల సావ్వే గార్డెన్‌లో నేడు అనగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు కేశవేణు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నియోజకవర్గాల ఇంచార్జులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి, పాల్గొంటారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నగర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

తారు రోడ్డుపై కేజీవిల్ ట్రాక్టర్లు నడపొద్దు

- ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్

ఎడపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ శివారు నుంచి ఏరాజ్‌పల్లి గ్రామం వరకు లక్షల రూపాయలతో తారు రోడ్డు వేయించినందున, రైతులు పంట పొలాల సమయంలో తారు రోడ్డుపై కేజీవీల్ ట్రాక్టర్లను నడపకుండా చూడాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తెలిపారు. కేజీవిల్ ట్రాక్టర్లకు పట్టీలను తప్పనిసరిగా డ్రైవర్ వాడాలని అప్పుడే రోడ్లు బాగుంటాయన్నారు. రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపైన ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఆయన నిజామాబాద్ నుండి బోధన్ వెళుతున్న క్రమంలో ఎడపల్లిలో రైతులను కలిసి ఆయన మాట్లాడారు. ఆయన వెంట ఉర్దూ అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు తాహెర్‌బిన్ హుందాన్, ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్
- పలు ప్రాంతాలలో పారిశుధ్య పనుల పరిశీలన



సిబ్బందికి సూచనలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించకూడదని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వివిధ ప్రదేశాలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. వీక్లీ బజార్ చౌరస్తా, తిరుమల థియేటర్ పక్కన, బర్‌కత్‌పురా, షిఫా మెడికల్ పక్కన మహబూబ్ సుభానీ చిల్లా వెనుక ప్రాంతాలలో పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ జవాన్లు, కార్మికులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి భౌతిక, రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్రస్థాయి భౌతిక రసాయన శాస్త్రం టాలెంట్ టెస్ట్ నిర్వహణ మున్సిపల్ పరిధిలోని పెరికిట్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల యందు మంగళవారం నిర్వహించినారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా ఎఫ్ఈఎస్టి జిల్లా అధ్యక్షులు జి.శివప్రసాద్ కార్యదర్శి పి.రఘునాథ్ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్‌ఎస్ పెర్కిట్ జిహెచ్‌ఎం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఎంపికైన ముగ్గురు విద్యార్థులు రతన్‌స్వర్ మోడల్ స్కూల్ ఆర్మూర్, హర్షిత, హర్షిని విద్యార్థులకు రాష్ట్రస్థాయి భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్ ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి ఎస్టి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఈ టాలెంట్ స్కూల్ గత 12 సంవత్సరాల నుంచి నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్పీఎస్టి సలహాదారుడు పోచన్న, డివిజన్ అధ్యక్షులు గంగాధర్, గంగామోహన్, కరణ్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ ఇస్సాపల్లి పాఠశాలకు రూ.16 వేలు విలువగల మైక్ సెట్ సంబంధిత సామాగ్రిని మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ శ్రీ ఇట్టేం జీవన్ మంగళవారం బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జగదీశ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కష్టారెడ్డి, చిన్నయ్య, అరుంధతి, అర్పిత, కష్ణ చైతన్య, రాము, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో నార్త్, సౌత్ ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటిన పూర్తిస్థాయిలో అమలు చేయలేదని తెలిపారు. బస్సుల సంఖ్యను తగ్గించి ఫ్రీ బస్సును అమలు చేస్తున్నారని, 200 యూనిట్ల విద్యుత్తు, రైతు భరోసాను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ఏదో ఒక సాకులు చెప్పి రేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భతి వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు. విద్య వైద్య సౌకర్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో
ఆక్రమణలను వెంటనే తొలగించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- నాగారం, గుండారం ప్రాంతాలు పరిశీలన



ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను గుర్తించి, తక్షణమే వాటిని తొలగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. మంగళవారం నగర శివారులోని నాగారం, గుండారం ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా గుండారం గ్రామంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన సందర్భంగా పలు ఆక్రమణలు కలెక్టర్ గమనించారు. వెంటనే వాటిని తొలగించాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పై రెండు ప్రదేశాలలోనూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.

ఎంత విస్తీర్ణంలో స్థలం అందుబాటులో ఉంది, రాకపోకలకు అనువుగా రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. పరిసర ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితుల గురించి అధ్యయనం చేశారు. సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజేంద్రకుమార్, తహసీల్దార్ బాలరాజు, అధికారులు ఉన్నారు.

అత్యవసర విభాగంలో పనిచేసే పోలీసులకు
డ్రైవింగ్ నైపుణ్యం ముఖ్యం

- ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ వెల్లడి



డ్రైవింగ్ శిక్షణలో పాల్గొన్న కానిస్టేబుళ్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అత్యవసర విభాగాల్లో పనిచేసే పోలీసులకు డ్రైవింగ్ నైపుణ్యం చాలా ముఖ్యమని ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ తెలిపారు. జిల్లాలో పోలీసు శాఖలోకి మొత్తం 345 మంది కొత్తగా పోలీసు కానిస్టేబుల్స్ చేరారని, సివిల్ కానిస్టేబుల్స్-218, ఆర్మ్ కానిస్టేబుల్స్-127 కానిస్టేబుల్స్ అందరికీ సబ్ డివిజన్ వారీగా మోటార్ వాహనాల డ్రైవింగ్ శిక్షణ తరగతులు పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా మహిళా కానిస్టేబుల్స్‌తో ప్రత్యేకంగా క్విక్ రియాక్షన్ టీం (క్యూఆర్‌టి) ఏర్పాటు చేసినట్టు నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలోని మహిళా కానిస్టేబుల్‌లతో ప్రత్యేకంగా రెండు క్విక్ రియాక్షన్ టీం జిల్లాలో నిర్వహించారు. వీరు ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు వెంటనే అక్కడికి చేరుకొని అధికారులకు, మహిళలను అదుపు చేయటంలో సహాయపడుతారు. అదేవిధంగా వివిద పోలీసు స్టేషన్‌ల పరిదిలో వాహన తనిఖీలు చేయడం, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, వివిధ రద్దీగల ప్రదేశాలలో తనిఖీలు చేస్తారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కేసీపల్లి గ్రామంలో మహిళా గ్రామ సంఘ సమావేశం నిర్వహించినట్టు కమ్యూనిటీ కోఆర్డినేటర్ దశరథ్ తెలిపారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని కమ్యూనిటీ కోఆర్డినేటర్ సూచించారు. కార్యక్రమంలో వివోఏలు అన్ని సంఘాల నుంచి వచ్చిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

నవతెలంగాణ- నవీపేట్

నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ముగ్గురికి కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై వినయ్ కుమార్ మంగళవారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ నబి సాబ్, అబ్బాపూర్ (బి)గ్రామానికి చెందిన బాబు, నిర్మల్ జిల్లా కుభీర్ కి చెందిన రాకేష్ లకు రెండు రోజుల శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాన్ని నడిపితే చట్టరీత్యా శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

బడ్జెట్ ప్రతులు దహనం



బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను వామపక్షాల ఆధ్వర్యంలో సబ రిజిస్టర్ కార్యాలయం ముందు మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, సిపిఐ ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సూర్య శివాజీ, సిపిఐ ఎమ్ ఎల్ న్యు డెమోక్రసీ లిబరేషన్ జిల్లా కార్యదర్శి కాజా మొయినుద్దీన్ లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్ 50, 63 వేల కోట్ల బడ్జెట్‌ను బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ తయారు చేసిన బడ్జెట్ ఆదాని అంబానీ కోసం తయారు చేశారన్నారు. అంకల గారడి బడ్జెట్లో మన రాష్ట్రాన్ని గాని సామాన్యప్రజలకు గాని ఏమీ ఒరిగింది లేదన్నారు. మధ్యతరగతి ప్రజలకి పోరాటాన్ని కల్పిస్తున్నామని నమ్మించడమే తప్ప ఏమీ లేదని తెలిపారు. బడ్జెట్‌ను వెంటనే సవరించి కార్మికులకు, రైతులకు, మేధావులకు, ఉద్యోగులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా సవరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ప్రజలందరిని కదిలించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, బి.రవి, కుల్దీప్ శర్మ, యాట కనకయ్య, నవీద్, సాయులు, కల్లిం, సజీద్‌ఖాన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కరాటే బెల్టులు ప్రదానం



కరాటే బెల్టులు అందుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-మెండోర

ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుంది అని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎండి అజ్మత్ పాష అన్నారు. మండలంలోని వెల్గటూర్ గ్రామంలోగల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో నిర్వహించిన కరాటే బెల్టులు ప్రశంసా పత్రాలు ప్రధాన ఉత్సవ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ అజ్మత్ సమక్షంలో నిర్వహించారు. కరాటే బెల్ట్ ఎగ్జామినేషన్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బెల్టులు, ప్రశంస పత్రాలు అందజేశారు. కాగా ఇటీవల ముంబైలో జరిగిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జశ్వంత్ శ్రీనాథ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ. ప్రాథమిక అభ్యాసం నుండి కరాటే నేర్చుకున్నట్లయితే శారీరకదఢత్వం మానసికోల్లాసంతోపాటు ఆకతాయిల నుండి తమనుతాము రక్షించుకో వచ్చన్నారు. ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులకు చిన్నప్పటినుండి కరాటే వంటి యుద్ధ విద్యలు నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ శివాని, అవినాష్, రోషన్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేత



ఎల్ఓసి అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన సాధిరేం మురళి వైద్యం కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ చొరవతో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2లక్షల 90వేల ఎల్ఓసి చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మురళి మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. మురళి వైద్యం కోసం ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించేలా సహకరించాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్‌ను కోరారు. వెంటనే ఆయన ప్రత్యేక చొరవ చూపి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి రూ.2లక్షల 90వేల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. ముత్యాల సునీల్‌కు లబ్ధిదారు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నృత్యంలో ప్రతిభ కనపరచటం అభినందనీయం

- ప్రముఖ రచయిత్రి డాక్టర్ అమృతలత



నృత్యంచేసిన విద్యార్థులను అభినందిస్తున్న అమృతలత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నటరాజ నృత్యానికేతన్ చిన్నారులు చదువుతోపాటు నత్యంలో ప్రతిభ కనబరచటం అభినందనీయమని ప్రముఖ రచయిత్రి, అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టు చైర్‌పర్సన్ డాక్టర్ అమృతలత అన్నారు. గుత్ప శివారులోని అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పట్టణానికి చెందిన నటరాజ నృత్యానికేతన్ నాట్య గురువు డాక్టర్ భాశెట్టి మృణాళిని శిక్షణలో చిన్నారుల నత్యం చూపర్లను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే పరేడ్ 2025 ఢిల్లీ కెడేట్లకు అభినందనలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల నిజామాబాద్ ఎన్సిసి కెడేట్ సీనియర్ అండర్ ఆఫీసర్ కె. సందీప్ రిపబ్లిక్ డే పరేడ్ -2025 ఢిల్లీలో పాల్గొన్నారు. తెలంగాణ 12 ఎన్సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ విష్ణు పి.నాయర్ ప్రత్యేకంగా అభినందించి మెరిట్ సర్టిఫికెట్ అందజేసి బ్యాడ్జితో గౌరవించారు. ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, కళాశాల ప్రిన్సిపల్ డా. పి రామమోహన్ రెడ్డి, అధ్యాపకులు, ఎన్సిసి కెడేట్లు సందీప్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ అన్నారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో మంగళవారం డివిజన స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సూపర్వైజర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫైలేరియాపై అవగాహన, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిఎంఓ తుకారం రాథోడ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫేర్వెల్ సంబరాలు



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూరు మండల కేంద్రంలోగల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాల లో ఫేర్వెల్ సంబరాలు సంబురంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలతో చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ యోగేష్, అధ్యాపక బందం పాల్గొన్నారు.

సకాలంలో ఆస్తిపన్ను బకాయిలు చెల్లించాలి



ఆస్తిపన్ను వసూలు చేస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-భీంగల్ రూరల్

ప్రజలు కట్టిన పన్నుల ద్వారానే అనేక అభివద్ధి కార్యక్రమాలను బల్దియా చేపట్టడం జరుగుతుందని, భీంగల్ పట్టణంలోని ప్రజలందరూ ఆస్తి పన్ను బకాయిలు చెల్లించి పట్టణాభివద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ గంగాధర్ తెలిపారు. పట్టణంలో వివిధ వార్డుల్లో ఆస్తిపన్ను వసూలు చేస్తున్న బృందాలను కమిషనర్ గంగాధర్ తనిఖీ చేశారు. ఆస్తి పన్ను మార్చి 31 లోగా అందరూ చెల్లించాలన్నారు. అయితే కొందరు మొండి బకాయి దారులు సమయం మించిపోతున్న ఇంకా పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. మార్చి 31 లోగా వారు పన్ను చెల్లించకపోతే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం రెడ్ నోటీసులు జారీచేసి చర్యలు తీసుకుంటా మన్నారు.

ఉచిత వైద్య శిబిరం



మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలోని ఆరెపల్లి గ్రామంలో హైదరాబాద్ పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, అన్నారం, కొండాపూర్, గుండారం, ఎల్లాపూర్ తండా, నడిమి తండా ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో రఘురాం మంగళవారం పరిశీలించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, మంచినీరు, టేబుల్స్, వీల్‌చైర్ వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఎంపీడీవో వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తాగు, సాగునీరు..
విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

- వీ.సీ ద్వారా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దిశానిర్దేశం





వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, తదితర అధికారులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగు నీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్త కుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవే క్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు.

జలాశయాలలో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున వేసవిలో నీటి ఎద్దడి నెలకొనకుండా, లీకేజీలకు తావు లేకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ 18005994007 ద్వారా కూడా ప్రజలు తాగునీటి సమస్య గురించి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి క్రమం తప్పకుండా సమాచారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. అన్ని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ జలాలను సరఫరా చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉన్న జల వనరులను వేసవి సీజన్ చివరలో వినియోగించుకునేందుకు వీలుంటుందని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, చివరి ఆవాస ప్రాంతాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రబీ పంటలు చేతికందే వరకు సాగు నీటి వసతి కల్పించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాలలోని నిర్దేశిత ఆయకట్టుకు ఇప్పటివరకు ఎన్ని తడులు నీటిని అందించారు, ఇంకా ఎన్ని తడులు అందిస్తారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి అక్రమ వినియోగాన్ని నిలువరించేందుకు వీలుగా పోలీసు, రెవెన్యూ అధికారులతో సమన్వయము పెంపొందించుకుని కాల్వల వెంబడి నిఘా ఉంచాలని, తద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు జలాలు అందేలా కృషి చేయాలన్నారు. సాగు, తాగునీటి పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న మార్చి, ఏప్రిల్, మే మాసాలలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నందున ముందస్తుగానే ప్రణాళికలు రూపొందించుకుని వ్యవసాయానికి, గృహావసరాలకు, పరిశ్రమలకు కోతలు లేకుండా నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని సూచించారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పాదకత ఉన్నందున, సరఫరా లోపాలను సవరించుకుని ఆయా రంగాలకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాగా, సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమి కలిగి పంటలు పండిస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఆర్థిక తోడ్పాటును అందించేందుకు చొరవ చూపాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన గ్రామ సభలు, ఇతరత్రా మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సత్వరమే పూర్తిచేసి, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యేలా వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పక్కాగా మెనూ అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-భీంగల్ రూరల్

తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్‌లో నిజామాబాద్ జిల్లా కు చెందిన వాసులకు అవకాశం దక్కింది. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర సంఘం ఎన్నికల్లో భీంగల్ మండలం జగిర్యాల గ్రామానికి చెందిన గడల అనిత అసోసియేషన్ ఈసీ మెంబర్‌గా ఎన్నికైనందున గ్రామ ప్రజలు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న మేకల అభినవ్ సంయుక్త కార్యదర్శిగా, గడల అనిత ఈసీ మెంబర్‌గా, నవీన్ నిర్వహణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం ఎన్నికైన వారిని అభినందించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- ఎంపీడీవోకు వినతి



ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-రెంజల్

సర్పంచ్ పదవి పూర్తయి సంవత్సరం గడిచినా ఇంతవరకు గ్రామపంచాయతీకి ఎలాంటి నిధులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పులు చేసి గ్రామపంచాయతీని కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మార్చి ఒకటి నుంచి గ్రామపంచాయతీకి సంబంధించిన పనులను నిలిపివేస్తామని రెంజల్ ఎంపీడీవో వెంకటేష్ యాదవ్‌కు జీపీ కార్యదర్శులు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీలో నిధుల లేమి వల్ల తాము బయటనుంచి అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని, మోటార్ల మరమ్మతులు, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి నిర్వహణ, గ్రామంలో దోమల నివారణకై పిచికారీ మందులు, చెత్తను తరలించడానికి ట్రాక్టర్లు డీజిల్, తదితర పనులను తాము సొంతగా డబ్బులు చెల్లించి చేయాల్సి వస్తుందని తెలిపారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో గ్రామ కార్యదర్శి రాజేందర్ రావు, మహబూబ్ అలీ, రాఘవేందర్ గౌడ్, జాజు శ్రీకాంత్, నవీన్, సునీల్ యాదవ్, సాయిబాబా తదితరులు ఉన్నారు.

శివాజీ విగ్రహానికి రూ.4.50 లక్షలు



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనం దగ్గర ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా నికి మాజీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అరుణ జ్యోతి దంపతులు రూ.4. 50 లక్షలు విరాళం అందజేశారు. మాజీ ఎంపీపీ సతీమణి, ప్రభుత్వ ఉపాధ్యాయులు అరుణ జ్యోతి ఛత్రపతి శివాజీ మహారా జ్ విగ్రహం కొరకై రెండున్నర లక్షలు విరాళంగా మంగళవారం నిర్వాహకులకు అందజేశారు. అనంతరం మాజీ ఎంపీపీ దంప తులను బజరంగ్ దళ్, శివాజీ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, ప్రేమ్ సింగ్, తానాజీ, పండరి, శివాజీ, సాయికుమార్, శ్రీనివాస్ గౌడ్, దత్తు, శ్రీకాంత్, నవీన్, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

నవతెలంగాణ-భిక్కనూర్

100శాతం ఇంటి పనులు వసూలు చేయాలని ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక సంవత్సరం మార్చ్ నెలలో ముగుస్తున్న కారణంగా మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటి పన్ను వసూలు చేయాలని, గ్రామాలలో సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో తెలిపారు. సిద్ధ రామేశ్వరనగర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అఖిల ఇంటి పన్నులు వసూలు చేసి పారిశుధ్య పనులు పరిశీలించారు. పెద్ద మల్లారెడ్డి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పారిశుధ్య పనులు, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలి

- ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భిక్కనూర్

నర్సరీలోని మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండలంలోని మల్లుపల్లి, బస్వాపూర్ గ్రామాలలోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రతిరోజు మొక్కలకు నీళ్లుపోసి ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలంలోని ర్యాగట్లపల్లి, పెద్ద మల్లారెడ్డి, కంచర్ల, ఇసన్నపల్లి ఆయా గ్రామాల కార్యదర్శులకు నర్సరీలో ఉన్న మొక్కల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రజిత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పద్మ, దయాకర్‌రెడ్డి, సౌజన్య, ప్రశాంత్, లక్ష్మి, స్వప్న గ్రామాల కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య ఉండొద్దు

అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రస్తుతం వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి మాట్లాడారు. వేసవిలో ఏ ఒక్క గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని సిబ్బంది ఆదేశించారు. బోరు మోటర్లు, తాగునీటి పైప్‌లైన్‌లు చెడిపోతే అప్పటికప్పుడే మరమ్మతులు చేయించి నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాపాలనలో నమోదు చేసుకొని కుటుంబాల సభ్యులు ఉంటే ఈనెల 28వ తేదీలోపు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటి పన్ను చెల్లించడం లేదని అధికంగా పేరుకుపోయాయని స్పెషల్ డ్రైవ్ చేపట్టి 100 శాతం వసూలు చేయాలని ఆదేశించారు. నర్సరీలపై ప్రత్యేక దృష్టి సాధించి మొక్కలకు అవసరమైన నీటి తడులు అందించి ఏపుగా పెరిగేలా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, రాజారామ్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీఓ సవితారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ హనుమాన్లు, కార్యదర్శి బాలయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలి

- మెడికల్ అధికారి విజయ మహాలక్ష్మి



మహిళలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని రాజంపేట్ మండల మెడికల్ అధికారి విజయ మహాలక్ష్మి తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యం మహిళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 76 మంది మహిళలకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మంజూర్, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపించాలి



ప్రారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పుట్‌కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి పట్టభద్రులను కోరారు. మంగళవారం మండలంలోని ఎండ్రియాల్ గ్రామ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గైని శివాజీ, గ్రామ అధ్యక్షులు మెట్టు రామచంద్రం, కోఆర్డినేషన్ సభ్యులు, మద్ది మహేందర్‌రెడ్డి, మేకల రాజు, సంతాజి గారి సుధాకర్ రావు, షౌకత్, యూత్ అధ్యక్షులు గుట్టకా డి.రంజిత్‌రెడ్డి, డి.సంతోష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకలు



సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, రెవెన్యూ శాఖ, ఉపాధి హామీ, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఐకెపి ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతిని ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి అధికారులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువత తప్పుదోవ పట్టకుండా సేవాలాల్ చేసిన సేవలు అమోఘమని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఐకెపి ఎపిఎం సత్యనారాయణ, ఉపాధిహామీ ఏఓ తులసిరామ్, మండల వ్యవసాయ అధికారిని మహేశ్వరి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లిని సందర్శించిన పశువైద్యాధికారి

నవతెలంగాణ-నిజామాబాద్

ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన రాకేష్ గౌడ్‌కు సంబంధించిన సుమారు 16 పెద్ద జాతి నాటు కోళ్లు ఒకే ఒకసారి మృతిచెందడంతో మంగళవారం మండల పశు వైద్యశాల, వెటర్నరీ అసిస్టెంట్ వైద్యులు ప్రమోద్ కుమార్ గ్రామాన్ని సందర్శించారు. వాతావరణం బాగోలేక కోళ్లకు రోగాలు సోకుతున్నాయని తెలిపారు. వారానికోసారి కోళ్ల పెంపకం దారులు ఎడపల్లి పశువైద్యశాలలో ఉన్న వైద్యులను సంప్రదించి తమ పెంపకం చేసిన నాటు కోళ్లను కాపాడుకోవాలని ఆయన అన్నారు.

రెండు గ్రామాల్లో అగ్ని గుండాలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని రెండు గ్రామాల్లో అగ్నిగుండాలను మంగళవారం నిర్వహించారు. బొంపల్లి గ్రామ స్టేజి వద్ద గల అంబరీషుని గుట్టపైన నూతనంగా విగ్రహాలను ఏర్పాటు చేశారు. చివరి రోజున వీర శైవుల చేత అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు. ఉత్నూర్ గ్రామంలోని కండేరాయ ఆలయంలో కూడా అగ్నిగుండాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బ్యాంక్ పరీక్షలను వాయిదా వేయాలి

- సబ్ కలెక్టర్‌కు వినతి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

శాసన మండలి ఎన్నికల పోలింగ్ రోజునే ఎస్బిఐ బ్యాంక్ క్లర్క్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ మంగళవారం బీసీ సంఘం నాయకులు మంగళవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రాన్ని అందజేశారు. బాన్సువాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ నాయకుడు పుట్ట భాస్కర్ మాట్లాడుతూ.. పరీక్ష రోజున పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోలేకపోతారని, ఎస్‌బీఐ బ్యాంక్ పరీక్షను వాయిదా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పుట్ట భాస్కర్, విజయ్, వినయ్, జ్ఞానేశ్వర్, నిఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.